పిల్లల పగ

'అమ్మా, మంచినీళ్లియ్యవే, దాహం అవుతోంది' అని అరుచుకుంటూ లోపలికి వచ్చాడు 10 యేండ్ల గోపి.

పనిలో మునిగివున్న రామమ్మ వులిక్కిపడి చూచింది. సహజంగా ఎఱ్ఱనైన అతని చంపలు రెండూ

శ్రీ కంబగిరి పల్లినాథ్

కందిపోయాయి. అచిన్ని పాదాలు బొబ్బలు ఎక్కాయి. రామమ్మ కుండలోని చల్లని నీళ్లను తెచ్చి యిచ్చి, 'త్రాగు నాయనా. ఇంకా ఎన్నాళ్ళకిరా వొంటి పూట బడులు?' అని అడిగింది, అన్నం ముద్దను పాడిచేతులో పెడుతూ.

'ఇంక 20 రోజుల తర్వాత నంటమ్మా.'

'రేపటినుంచి, మధ్యాహ్నం పూట యింటికి రావద్దు గోపీ. ఇంత అన్నం అక్కడికే పట్టుకుపోయి మధ్యాహ్నం తిని, సాయింత్రం చల్లబడిన తర్వాత యింటికిరా నాయనా'

'టిఫిన్ కారీర్ లేదే అమ్మా'

తల్లికేమి సమాధానం చెప్పాలో తోచలేదు. 'రేపటికి నే తెస్తాలేరా గోపీ. రాజమ్మగారు యిచ్చిన కొన్ని రూపాయలతో ఒక చిన్న టిఫిన్ కారియర్ కొని తెస్తాను' అని అంది.

గోపీ బడికి వెళ్లిపోయాడు. రామమ్మకు జరిగిపోయిన సంఘటన లన్నీ జ్ఞాపకానికి వచ్చాయి. 5 యేండ్ల క్రితం తన భర్తకు నిష్కారణంగా కారాగార ప్రాప్తి కలిగింది, జైలులోనే ఆ అవమానము

(42-వ పేజీ చూడండి)

★ పిల్లల పగ ☆

(35-వ పేజీ తరువాయి)

భరించలేక కుమిలి కుమిలి ఆయన చనిపోయాడు. అవన్నీ జ్ఞాపకానికి వచ్చాయి. భర్త పోవడంవల్లనే గదా, గోపికి అంత కష్టము! ఆయనే వుంటే తనకూ యింత కష్టముండేది కాదుగదా? భర్త పోవటంతోటే నాల్గు యిండ్లలో పనిచేసి ఆవచ్చే డబ్బుతో పొట్ట పోసుకుంటూ గోపిని చదివిస్తోంది. పెద్దవాడై తన్ను పోషిస్తాడని వాడి మీదనే ఆశలన్నీ పెట్టుకు బ్రతుకుతోంది రామమ్మ.

'5 గంటలు కొట్టారు రా నాయనా, లే! లేచి కొంతసేపు చదువుకో' మని గోపిని లేపి, చమురు దీపం తెచ్చి చాపమీద పెట్టి, తను వెళ్ళిపోయింది. నాల్గు లెక్కలు చేశాడో, లేదో దీపంలో చమురు అయిపోయింది; అది కాస్తా ఆరిపోయింది.

'అమ్మా దీపము ఆరిపోయిందే. ఇంత చమురు పోయవే'

రామమ్మ సీసాలో చూచింది. చుక్కచమురుకూడ లేదు! 'లేదురా నాయనా. ఇవ్వాళ్టికి పడుకో. తెల్లవారాక చదువుకుందువు గాని,' అన్నది రామమ్మ. గోపి మళ్లా ముసుగు తన్నాడు.

తెల్లవారగానే చద్ది అన్నం తిని ధీవీ అరుగుమీద కాసేపు చదువుకొని లెక్కలు చేసుకుంటూ కూర్చున్నాడు గోపి ఇంతలోకే వాళ్ల అమ్మ లోపల్నించి 'వినిపించలేదా గోపి, 9 గంటలు కొట్టింది! ఇదిగో ఈటిఫిన్ కారియర్ సంచిలో పెట్టుకుని వెళ్లు. మధ్యాహ్నం బళ్లోనే అన్నం తిను' అని పిలిచింది.

ఒక్క పరుగుతో అమ్మదగ్గఱికెళ్లి, టిఫిన్ కారియర్ తీసుకొని సంచిలో పెట్టుకున్నాడు. 'అబ్బ ఎంత కొత్తగావుంది' అని టిఫిన్ కారియర్‌ను చూచి మురిసిపోయాడు గోపి.

'జాగ్రత్త నాయనా, సంచి దగ్గరే పెట్టకో' అని మరొక సారి జాగ్రత్త చెప్పింది రామమ్మ.

గోపి పుస్తకాలసంచి చంకకుతగిలించుకొని బయల్దేరాడు, దాదాపు మైలు దూరములో వున్న 'అవధాన్లు' బడికి. బడికి చేరేటప్పటికి పదికి పది నిముషాలున్నది. అప్పుడే పిల్లలందరూ తరగతిలో కూర్చున్నారు-గోపి చప్పుడు చేయకుండా పోయి తన స్థలంలో కూర్చున్నాడు. రెండు చేతులూ చూచుకున్నాడు కందిపోయాయి.

గంట కొట్టారు. అవధాన్లు గారొచ్చి, రెండు లెక్కలు జెప్పి, చేస్తూ వుండమని వెళ్లిపోయాడు. అవధాన్లుగారు పోయీ పోవటంతోటే క్లాసులో ఒకటే గోల బయల్దేరింది. గోపి మాత్రము లెక్కలు చేసుకుంటూ వున్నాడు.

'ఎంత బుద్ధిమంతుడురా గోపి! అందరూ ఎగురుతూంటే వాడు మాత్రం లెక్కలు చేస్తున్నాడు చూడరా!" అని గేలిచేశాడు గిరీశం.

"అరెరె, ఆపెన్సలు నాదిలాగే వుందే?" అని దగ్గఱ కొచ్చాడు రఘు. చూసినట్లు చూసి, 'ఇది నా పెన్సలే రోయ్! ఎప్పుడో కొట్టేశాడు' అని గోపి చేతులోని పెన్సలు లాగేసుకున్నాడు రఘు

'నాదే ఆపెన్సలు, మా అమ్మ కొని పెట్టింది.' అని గోపీ అంటూన్నా ఎవరూ వినిపించుకోలేదు. పైగా అందరూ గోపినిచూచి 'దొంగ, దొంగ' అని అరిచారు. ఇంతలో గంట కొట్టారు.

తెలుగు శాస్త్రులుగారు వచ్చి తెలుగు పాఠంచెప్పి వెళ్ళిపోయాడు. మామూలు ప్రకారం అయ్యవారు పోగానే క్లాసులో అంతా గలభా చెలరేగింది. ఎగురుకుంటూ పోతూ. శివుడు గోపి చేతులు పట్టుకొని వాడి సంచిని లాగేసుకొన్నాడు. సంచిలో వున్న కారియర్ మూత వూడిపోయింది- అన్నమంతా ప్రక్కనే వున్న జమీందారు గారి అబ్బాయి రాజు గుడ్డలమీద పడింది. మంచి అవకాశము దొరికింది రాజుకు.

గోపి కెప్పుడూ మంచి మార్కులొస్తూండేవి: రాజకు ఎప్పుడూ తక్కువొస్తూండేవి! గోపివల్లనే కదా తనకు తక్కువ మార్కులు వస్తూండేవని గోపిమీద యీర్ష్య బూనాడు రాజు. ఇప్పుడు మంచి అవకాశం దొరికింది రాజుకు. రెండు దెబ్బలు వీపుమీద కొట్టి "కండ్లు కనిపించలా వెధవా" అని గోపీని తిట్టాడు.

ఇంతలోకే మళ్లీ అవధానుగారొచ్చారు. వచ్చీ రావడంతోటే రాజు ఆయన దగ్గఱ కెళ్ళి 'చూడండి సార్, గోపి నాగుడ్డల

మీదంతా అన్నము చల్లాడు' అని ఒకటికి రెండుచేసి చెప్పాడు.

'ఏరా నిజమేనా?' అని అడిగాడు అవధాన్లు, మిగిలిన పిల్లలను. అందఱు 'అవునవును' అని సాక్ష్యమిచ్చారు. అందరికీ పిప్పరమెంట్లిస్తుంటాడు రాజు. అందుకనే అందఱు అలా అతని పక్షం పలికేశారు.

"సార్ ! నాటిఫిన్ కారియర్ ఎవరో తీసుకున్నారు సార్; అన్నాల గదిలో పెట్టిందిసార్' అని ఒకమూలనుంచి రఘు అరిచాడు.

'గోపి దగ్గఱ వొకటుంది. అదేనేమో చూడురా' అని గిరీశం అన్నాడు.

రఘు గోపి దగ్గఱకి పోయి,టిఫిన్ కారియర్ చూచి, 'అచ్చంగా నాదే! ఎప్పుడో కొట్టేశాడు సార్!!' అన్నాడు.

గోపికి ఏమి చేయటానికీ తోచలేదు.

"ఏంరా గోపీ" ఎట్లా వచ్చింది, యిది నీకు? అని కారియర్‌ను చూపిస్తూ అడిగాడు అవధాన్లు.

"మాఅమ్మకొని యిచ్చిందండి" అని అన్నాడు గోపి-వచ్చే ఏడ్పును ఆపుకొంటూ.

'నీదే అయితే అందఱికిమల్లే అన్నాలగదిలో పెట్టుకోకుండా నీ దగ్గఱే నంచిలో యెందుకు పెట్టుకున్నావ్?' అని ఘర్జించాడు అవధాన్లు.

'దొంగిలించింది దగ్గిర పెట్టుకోకపోతే ఎట్లాసార్!' అని తన తెలివితేటలు వెల్లబెట్టాడు, రఘు. క్లాసంతా గొల్లున నవ్వింది.

"ఎక్కడా పెట్టవద్దు, నీదగ్గఱే పెట్టుకో'మని మాఅమ్మ చెప్పింది సార్" అన్నాడు గోపి.

"వెధవ,దొంగిలించిందికాకుండా, అబద్ధాలు కూడాను" అని విరుచుకబడ్డాడు అవధాన్లు గోపిమీద. గోపి వీపు వాచిపోయింది. దుఃఖం పొంగిపోతోంది ఆచిన్న హృదయంలో.

వెనుక ఎప్పుడో ఒకనాడు గోపితల్లి, రామమ్మ ఒక రూపాయికి తన యింటెడు పనీ చేయనన్నప్పుడు వచ్చిన కోపాన్నంతా యిలా గోపీమీద చూపించి కసి తీర్చుకొన్నాడు అవధాన్లు.

పరీక్షలలో లెక్కలు కాపీ అందించనందుకు రఘు, గిరీశంలకు గోపీమీదవున్న కోపమంతా యీరోజు తీరింది. బడి వదలగానే అందరూ యితడిని వేలుపెట్టి చూపించి 'దొంగవాడి కొడుకు, దొంగకాక యింకే మవుతాడు!" అని గేలి చేస్తూ వెళ్లిపోయారు.

రఘు గోపి ప్రక్కనుంచి టిఫిన్ కారియర్ వూపుకుంటూ పోతూ, 'లెక్కలు చెప్పవద్దులే, నీవే చేసుకో' అని ఎత్తిపొడిచాడు.

గోపికి పిచ్చి ఎక్కినట్లయింది. కడుపులో కాలుతోంది. ఆకలికన్నా, అవమానమే ఎక్కువగా హృదయాన్ని దహించి వేస్తోంది. బడిలో వుండలేకపోయాడు. మండే యెండలో యింటి ముఖం పట్టాడు.

క్రింద కాళ్లు జాబ్బలెక్కుతున్నాయి. తల మాడిపోతోంది. కాని లక్ష్యం చేయలేదు. హృదయబాధ ఎక్కువైంది. ఇంటిదాకా తూలుతూ పోయి ఆయాసం వల్ల గుమ్మంలో నిలబడిపోయి 'అమ్మా, వచ్చానే' అని తలుపు తట్టాడు. రామమ్మ కేకవిని ఆశ్చర్యంతో తలుపు తీసింది.

'అమ్మా!' అని ఒక్క కేకతో తల్లివళ్లో పడిపోయాడు. వళ్లు కాలిపోతోంది. రామమ్మ కేమీ అర్థం కాలేదు. 'ఏరా గోపి, యేం జరిగింది?' అని అడిగింది గోపిని- గోపీ యేమి మాట్లాడలేదు.

కారియర్, పుస్తకాలసంచీ లేనందున యేదో అఘాయిత్యం జరిగి వుంటుందని తెల్సుకుంది రామమ్మ.

'ఏమి జరిగింది నాయనా' గోపీ అని నెమ్మదిగా అడిగింది. మూతబడిన కండ్లను అతి ప్రయాసతో తెరిచి.'నామీద పగఅందరూ తీర్చుకున్నారే' అమ్మా అని మాత్రం చెప్ప గలిగాడు గోపి. ★

అశ్వరత్నం

(31-వ పేజీ తరువాయి)

గించడానికా? మీ తిరుగుడుభాష. మీ గుర్రం కనబడకపోయేసరికి యే తిరుభాషా వద్దా? మూడు జాములైనా కూడా గుమ్మా తేకుండా మూడుస్తారా! చాలు మీ సేవ - మీ గుర్రాన్ని ఈ కొండపక్కన పులిచంపి తిన్నది పోండి - చూసుకోండి, నా మాట అబద్ధమైతే'...అని ఆరు నెల్లనుండి మనసులో కుమిలుతూ ఉన్న సాదంతా కక్కాడు.

పదుగురు శిష్యులు ఆచార్యులుగారికి చెప్పారు, గుర్రం పోయినందుకు చింత చేయవద్దనీ, వాళ్ళే ఒక గుర్రాన్ని యిస్తామనీ, భృత్యుడు రామప్ప తిరుభాష తిరుగుడులో పడి, దోరకజ్జాయం - రామాంజప్పాడితో తిరలేక బాధపడుతున్నందున వాడి భోజనం విషయం శిష్యులకే అప్పచెప్పితే బాగుంటుందని సలహా యిచ్చారు. శ్రీ ఆచార్యులుగారికి అనుభవసిద్ధంగా రామప్ప వల్ల కలిగిన నీతితో మళ్ళీ భృత్యుణ్ణి ఎవణ్ణీ అట్లాటి తిరుగుడుభాషల్లో బంధించి శ్రమపెట్టలేదు. ★